కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 06 మార్చి 2024 12పేజీలు

## వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు

### - కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల.



(వివరాలు 2లో)

## ఆరంభంలోనే దంచికొడుతున్న ఎండలు



### - తొమ్మిది కాకముందే భగభగమంటున్న భానుడు..
### - అల్లాడిపోతున్న ప్రజలు..



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వేసవి కాలం ఆరంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకి పెరిగే ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆరంభ సమయంలోనే ఇలా ఉంటె రానున్న రోజుల్లో ఎండలు ఎలా ఉంటాయో అని జనం ఆందోళన చెందుతున్నారు. మొన్నటివరకు చలిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఎండలు అధికంగా ఉండటంతో బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు.ఉదయం 9 గంటల నుండే బాణుడు మండిపోతున్నాడు.ఎండ తీవ్రత కారణంగా ఇప్పుడే పట్టణాలు,నగరాలలో ప్రధాన రహదారులు బోసి పోతున్నాయి.వ్యాపార సముదాయాలు కాలిగా కనిపిస్తూన్నాయి.ప్రస్తుత్తం పగటి ఉష్ణోగ్రత 35 నుండి 40 డిగ్రీల వరకు నమోదు అవుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల పైగా నమోదు అవుతున్నాయి. ఎండ వేడిమిని తట్టుకోవడానికి ప్రజలు కూలర్లు,ఏసి లను ఆశ్రయిస్తున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు,ఉపాధి హామీ పనులకు వెళ్లే వారు ,దినసరి కూలీలు ఎండల తీవ్రతకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం... ఆరంభ సమయంలోనే ఎండలు ఈ స్థాయిలో ఉంటె ఇక ఏప్రిల్ ,మే ,జూన్ నెలలో అధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం (మిగతా 2లో)

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజేపిలో చేరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడుతారు

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బిజెపి పార్టీలో చేరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడతారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుట్ల తారక రామారావు జోష్యం చెప్పారు. తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యుడు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితో కలిసి హాజరయ్యారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ (మిగతా 2లో)



## పారిశుధ్య కార్మికులకు... పస్తులా...?!!

### -14 నెలల వరకు అందని వేతనాలు, - ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్మికులు
### - కంపు కొడుతున్న విధుల నిర్వహణ, - నెలవారీగా వేతనాలు చెల్లించాలని మండిపాటు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామపంచాయతీ తమ విధిగా నిత్యం గ్రామాల పరిశుభ్రత కోసం పరితపించే పారిశుద్ధ కార్మికులకు గత 2 నెలల నుండి 14 నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య తీరుపై మండిపడుతున్నారు. 'విధి'రాతకు తలొగ్గి సర్కారు స్వచ్ఛ సంకల్పానికి విలువిచ్చి గ్రామాల్లో అపరి శుభ్రతను రూపుమాపే విధికి తాము న్యాయం చేస్తుంటే తమకు కడుపుకోతను మిగల్చడం ఎంతవరకు సమంజసమని పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు. స్వచ్ఛ సంకల్పం అంటూ, హరిత రాయబారులమంటూ.. సేవలను విచ్చల విడిగా వాడుకుంటున్న ప్రభుత్వాలు నెలల తరబడి జీతాలు ఇవ్వకుంటే కుటుంబాల (మిగతా 2లో)






## అసెంబ్లీలో ఓడిపోయిన బండి సంజయ్ మళ్ళీఎంపి ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు

### - కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి ఐదేళ్లు అవుతున్న కూడా బీజేపీ పార్టీ కోసమే పని చేశాడు తప్ప... ఏనాడైనా బండి సంజయ్ ప్రజల కోసం పని చేశాడా...ఎన్నికలు వస్తేనే బండి సంజయ్‌కి ప్రజలు గుర్తుకు వస్తారని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి మళ్లీ ఎంపీ ఎన్నికలకు ఎందుకు వస్తున్నాడని బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమన్నా పునరావాస కేంద్రమా అని కరీంనగర్ మాజీ ఎంపీ (మిగతా 2లో)



# పారిశుద్ధ్య కార్మికులకు.. పస్తులా..?!!

**(మొదటి పేజీ తరువాయి)**

సమంజసమని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. స్వచ్ఛ సంకల్పం అంటూ, హరిత రాయబారులమంటూ.. సేవలను విచ్చల విడిగా వాడుకుంటున్న ప్రభుత్వాలు నెలల తరబడి జీతాలు ఇవ్వకుంటే కుటుంబాల జీవన పోషణ ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు.అది కూడా కేవలం నెలకు రూ.9,500 మాత్రమే జీతంగా నిర్ణయించి ఆకాస్త చెల్లించేందుకు కూడా నెలల కాలం నిరీక్షించేలా చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కంపు వాసన లెక్కచేయకుండా..**

పారిశుద్ధ్య కార్మికులం తాము చేస్తున్న పనిలో కంపు వాసన అనివార్యంగా తప్పదని భావించి ఖర్చుతో కూడుకున్న సదరు అలవాట్లను బరిస్తూ పనులు చేస్తున్నామని, కానీ ప్రభుత్వం అందించే రూ 9 వేల ఐదు వందలు ఒక్కరు మూడు పుటలు తినేందుకు చాలవని వాపోతున్నారు. వాస్తవానికి ఒక కుటుంబంలో భార్య ,ఇద్దరు పిల్లలను పోషించడానికి కూడా తక్కువలో తక్కువ 15 వేలు రూపాయల అవసరం అవుతుందని అటువంటిది రూ. 9500లతో బతుకు బండి లాగడమేలా అని ఆవేదన చెందుతున్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తాము అపరిశుభ్రంతో అంటకాగుతామని అయినా ప్రభుత్వ పెద్దలకు గానీ జిల్లా అధికార యంత్రాంగానికి గానీ తమపై జాలి, దయ, కరుణ లేదని పారిశుద్ధ్య కార్మికులంతా వాపోతున్నారు.

**-జిల్లాలో 1500 మంది..**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో మొత్తం 105 మంది, జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో సుమారు 15 వందల మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. రూపాయలు లక్షల మొత్తంలో వేతనాలు అందుకుంటున్న వారు ఒక నెల వేతనం ఒక రోజు ఆలస్యమైతే భరించలేని పరిస్థితి ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాకుంటే కనీసం పట్టించుకున్న నాథుడే లేకపోవడం దారుణమని కార్మిక లోకం వాపోతుంది. 50 యేళ్లు దాటిన వారికి ఉత్త పుణ్యానికి రూ.కోట్లు గుమ్మరిస్తున్న పేదల పక్షపాత ప్రభుత్వంలో పారిశుద్ధ్య కార్మికులు చేసుకున్న పాపమేంటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల్లా వ్యవహరిస్తూ తమను పట్టించుకోకుండా తమ గోడు ప్రభుత్వానికి చేరవేయకుండా ఆలసత్వం చేయడంతో పారిశుద్ధ్య కార్మికులను కడుపుకోతకు గురిచేయడమేనంటూ రోదిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిదులు, అధికారులు తమ గోడు పట్టించుకోవాల్సిందిగా పారిశుద్ధ్య పనులు చేస్తూ హరితరాయబారులు అంటూ అందమైన పేరుతో పిలవడుతున్న బాధిత కార్మికులు కోరుతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ను కలిసి తమబోడు వెళ్ళబోసుకొని వినతి పత్రం అందజేసిన లాభం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. తాజాగా సోమవారం కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి కి వినతిపత్రం అందజేశారు.

**కాల్వ శ్రీరాంపూర్ లో గ్రామాల వారిగా,**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో నెలల తరబడి పారిశుధ్య కార్మికులకు వేతనాలు రావడం లేదు. మడిపల్లి కాలనీలో పద్నాల్గు నెలలు,పందిళ్ళ,మడిపల్లి గ్రామాల్లో పది నెలలు. లక్ష్మీపూర్, పెద్దంపేట్, ఆశన్న పల్లి, అంకంపల్లి, ఇదిలాపూర్, గ్రామాల్లో ఏడు నెలలు.ఇప్పలపల్లి లో ఆరు నెలలు,పెద్దరాతుపల్లి, జాఫరా?న్ పేట్ గ్రామాల్లో ఐదు నెలలు,శ్రీరాంపూర్, కిష్టంపేట్, మీర్జంపేట్ గ్రామాల్లో నాలుగు నెలలు, మంగపేట, పెగడపల్లి, తారుపల్లి, కునారం, వెన్నంపల్లి, మొట్లపల్లి, ఆరేపల్లి, చిన్న రాతుపల్లి గ్రామాల్లో మూడు నెలలు, మల్యాల,గంగారంలో రెండు నెలల వేతనాలు రావాలని పారిశుద్ధ్య కార్మికులు పేర్కొంటున్నారు.



**కుటుంబ పోషణకు ఇబ్బందులు:**



**-పారిశుద్ధ్య కార్మికుడు**
**అంబాల లక్ష్మణ్. మల్యాల,**
**(మండల అధ్యక్షుడు సి ఐ టి యు)**

వేతనాలు సమయానికి రాకపోవడం తో కుటుంబాలను పోషించలేకపోతున్నాం. గ్రామం లో నెలకొన్న చెత్తా చెదారం తొలగించడంతో పాటు మురికి కాల్వలను శుభ్రం చేస్తూ, మొక్కలకు నీరు పోయడం తదితర వంటి పనులు చేస్తున్న మమ్మల్ని పట్టించుకోకపోవడం బాధాకరం.మాపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం దారుణం. ప్రతిరోజు వాడవాడల తిరుగుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మమ్మల్ని ఇప్పటికైనా పట్టించుకోని నెలవారీగా వేతనాలు చెల్లించాలి.

**-నాలుగు నెలలుగా వేతనాలు రాలేదు:**



**-మామిడి సుజాత. మీర్జంపేట్,**
**పారిశుద్ధ్య కార్మికురాలు.**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామం లో ప్రతి నెల పారిశుద్ధ్యం పనులు చేస్తున్నా మాకు ఐదు నెలల నుంచి వేతనాలు రాలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని చెత్తాచెదారాన్ని పరిశుభ్రపరుస్తున్న మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రతిరోజు అపరిశుభ్రత తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మమ్మల్ని గుర్తించకపోవడం బాధాకరం.దయచేసి ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకొండి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిలో చేరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొడతారు

**(మొదటి పేజీ తరువాయి)**

మాట్లాడుతూ నిన్నటి రోజున ప్రధానమంత్రి మోడీ అదిలాబాద్కు వచ్చిన సందర్భంగా, పాత వాసనతో మోడీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోడీ బడే భాయ్ అని, తాను చోటే బాయ్ అన్నారని, అలాగే తెలంగాణకు భవిష్యత్తులో మోడీ ఆశీస్సులు కావాలని రేవంత్ రెడ్డి అన్నారంటూ, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రాదు అని చెప్పకనే చెబుతూ ఉన్నారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ఒక దగ్గర పిల్లలకు విరిగితే దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతను చేసిందన్నారు. మేడిగడ్డలో ఇప్పుడు రోజుకు ఐదువేల క్యూసెక్కులు వృధాగా పోతుందని అదే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఒక కథ మళ్ళీ పంట పొలాలకు నీరు అందించేవారు అని తెలిపారు. సిరిసిల్ల కాంగ్రెస్ నాయకుడు అధికారం రాగానే కళ్ళు నెత్తికి ఎక్కాయని, పద్మశాలిలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ కీరన చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగుసార్లు ప్రజలు ఓడగొట్టిన నాయకుడికి సిగ్గు లేదని, రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందే ఆ నాయకులతో పద్మశాలిలకు క్షమాపణ చెప్పించాలని, అలాగే బతుకమ్మ చీరల బకాయిలు వెంటనే చెల్లించాలని, కార్మికులకు, ఆసాములకు, ప్రభుత్వపరంగా ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల ను సిరిసిల్లగానే ఉంచాలని, ఆనాడు మీ ప్రభుత్వంలో సిరిసిల్ల ఉరుశాలగా మారిందని గుర్తు చేశారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని, పార్లమెంటు పరిధిలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు అని తెలపాలని, మతం అడ్డుపెట్టుకొని సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. 12వ తేదీ నాడు కరీంనగర్ కథనభేరి భారీ బహిరంగ సభకు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలు, 12వ తేదీ నాడు కరీంనగర్ లో జరిగే భారీ బహిరంగ సభ కు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారు కావున ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బి వినోద్ కుమార్ ను పార్టీ అధ్యక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినందున, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వినోద్ కుమార్ పార్లమెంటు సమావేశాలలో భారతదేశంలో ఎక్కువగా ప్రశ్నలు వేసిన వారిలో రెండవ స్థానంలో ఉన్నారని, అలాగే పార్లమెంట్ పరిధిలో అన్ని రోడ్లను జాతీయ రహదారులుగా మార్చారని, తెలంగాణ ఉద్యమం నుండి కెసిఆర్ కు అత్యంత సన్నిహితుడుగా ఉండి, పార్లమెంటు పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని, వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో కార్యకర్తలు అందరూ గెలిపించాలని కోరారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో తంగళ్ళపల్లి మండలంలో 18 వేల ఓట్లు వస్తాయని అనుకున్నాము కానీ 13000 ఓట్లు మాత్రమే వచ్చాయని, నాయకులు కార్యకర్తలు అందరూ గట్టిగా కృషి చేసి 18 వేల ఓట్లను సాధించి వినోద్ కుమార్ ను పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందించాలని కార్యకర్తలకు సూచించారు. ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ కార్యకర్తలు అంటే పార్టీకి గుండెకాయ లాంటి వారిని, మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో కేటీఆర్ ను గెలిపించడానికి కష్టపడ్డారని, అలాగే రాబోయే రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బి వినోద్ కుమార్ గారిని గెలిపించుకోవడానికి ఇంటింటికి తిరుగుతూ వినోద్ కుమార్ పార్లమెంట్ కు ఎందుకు వెళ్లాలో తను చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో మున్సిపాలిటీలు కాకుండా 700 గ్రామాలు ఉన్నాయని, ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఏనాడైనా గ్రామాలకు వచ్చాడా అని, ఏమైనా అభివృద్ధి పనులు చేశాడని, వాటి గురించి వివరిస్తూ ప్రజలకు తెలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అరుణా రాఘవరెడ్డి, మాజీ టెక్స్ టైల్స్, జౌళి శాఖ చైర్మన్ గూడూరి ప్రవీణ్,పాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

వేసవి కాలంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాగునీటి సరఫరా పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని మీటింగ్ హాల్లో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో నిత్యం తాగునీరు సరఫరా పై ఆరా తీశారు. ట్యాంక్ నుంచి ఇంటింటికీ నీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉన్నాయో సరి చూసుకోవాలని, ఏమైనా లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిచేయాలని ఆదేశించారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే స్థానికంగానే పరిష్కరించాలని, బడ్జెట్ ఎక్కువగా ఉండే పనులపై ఉన్నతాధికారులతో మాట్లాడి, ముందుకు వెళ్లాలని సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఉంటే, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీ.ఈ.ఓ. ఉమారాణి, డీ.పీ.ఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈలు జానకి, విజయ్ కుమార్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరంభంలోనే దంచికొడుతున్న ఎండలు ..

**(మొదటి పేజీ తరువాయి)**

కనిపిస్తుంది.అధిక వేడి,ఉక్కపోత లతో ఇప్పుడే ఎలా ఉంటె రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు బయాందోళన చెందుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి తాపం నుండి కాపాడుకొవడానికి ఎక్కువగా నిమ్మకాయ రసాలు ,పండ్లరసాలు, కొబ్బరిబోండాలు, తీసుకొవాలని సూచిస్తున్నారు. రోజులో కనీసం 4 లీటర్ల మంచి నీరు తీసుకోవాలి. వీలైనంత ఉదయం పూటనే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలి. ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు వడదెబ్బ నుండి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే తప్ప బయటకి రాకూడదని నిపుణులు
పేర్కొంటున్నారు.

**పుచ్చకాయలకు పెరిగిన డిమాండ్..**

నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయాలకు డిమాండ్ పెరిగింది. వేసవిలో పుచ్చకాయలు తినడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు సమృద్ధిగా అందుతాయి. వేసవి తాపం, దాహాన్ని తీర్చేందుకు పుచ్చకాయ ఎంతో దోహదపడుతుంది. ఎండాకాలంలో బాడీలో వాటర్, షుగర్ లెవెల్స్ తగ్గిపోకుండా ఉండాలంటే పుచ్చకాయలు తీసుకోవడం మంచిదని అంటున్నారు డాక్టర్లు. ప్రస్తుతం మార్కెట్లో పుచ్చకాయలకు డిమాండ్ పెరిగిపోయింది. కేజీ 30 రూపాయల చొప్పున అమ్ముతున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బండి సంజయ్ మళ్లీ ఎంపీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఐదు రూపాయలు కూడా నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు.ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ కనీసం ఒక్క నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేదని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని పేర్కొన్నారు. ఓట్లు దండుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి... అబద్దాల పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నాను. అధికారం లోకి రాగానే రైతు ఋణమాఫీ చేస్తామని అన్నారు..ఇప్పటి వరకు రుణమాఫీ పై ఏ ప్రకటన చేయలేదన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పును సిరసావహిస్తామని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని...రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగరాలని, కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గోపాల్ రావు, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండ గణేష్, ఇమామ్, వంశీ చందర్ రెడ్డి, దేవక్క, సునీత, రాజేశ్వర్ రెడ్డి, ఓదెలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల జీవనోపాధికి ప్రభుత్వం సహకరించాలి

## - తెలంగాణ గౌడ సంఘం

**సూర్య, హుజురాబాద్:**

తెలంగాణ ప్రాంతంలో గౌడ కులస్తులు వివిధ సమస్యల్లో ఉన్నారని, వారి జీవనోపాధికి ప్రభుత్వం సహకరించి కృషి చేయాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదాలతో కూడుకున్న వృత్తి గౌడ కులస్తులదని, అలాంటి వృత్తి చేసే గౌడ కులస్తులకు ప్రభుత్వం ఉదారంగా సహకారం అందించాలని అన్నారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు వృత్తి పని చేస్తుండగా తాటి చెట్టు పై నుండి పడి గాయాలైన, మృతి చెందిన ఎక్స్ గ్రేషియా పొందడానికి అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులకు రైతు భీమా ఇచ్చిన విధంగా గౌడ్ లకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా భీమా చెల్లించాలని ఆయన కోరారు. సేఫ్టీ మోకు లను ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. సమాజంలో ఇతర వెనుకబడిన కులాలకు చేయూతనంది స్తున్నట్లుగానే గౌడ కులానికి కూడా ప్రభుత్వం సహకారం అందించాలని, సదుపాయాలు కల్పించాలని కోరారు. గౌడ కులస్తులు తాటి చెట్లపై ఆధారపడి జీవిస్తారు కాబట్టి ప్రభుత్వ స్థలాలలో హితోదికంగా తాటి చెట్లను పెంచాలని అన్నారు. తాటి కులస్తుల అభివృద్ధి కోసం బడ్జెట్ లో 5000 కోట్లను కేటాయించాలని, వాటి ద్వారా గౌడ సంక్షేమం కోసం ఖర్చు చేయాలని ఆయన సూచించారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో ఐక్యతతో ముందుకు రావాలని, సామాజిక, రాజకీయ, వ్యాపార రంగాల్లో ఎదగాలని ఆయన కోరారు. గౌడ సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడ్, కుమార్ గౌడ్, జీవన్ కుమార్, దశరథం, శ్రీనివాస్ గౌడ్, రాకేష్, శ్యామ్, రేవంత్ పాల్గొన్నారు.



## గల్ఫ్ బాధిత కుటుంబానికి 15లక్షల భీమా చెక్కు అందచేత

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన గుర్రం వెంకట్ స్వామి గౌడ్ ఇటీవల దుబాయ్ లో మృతి చెందగా వారికీ అక్కడి కంపెనీ మంజూరు చేసిన 15 లక్ష రూపాయలు భీమా చెక్కు మృతుడి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేతుల మీదుగా మంగళవారం అందచేశారు. గుర్రం వెంకటస్వామి గౌడ కొద్ది రోజుల క్రితం దుబాయ్ దేశంలో గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబం పెద్ద దిక్కు ను కోల్పోవడం తో కుటుంబ సభ్యులు దుఃఖం లో మునిగిపోయారు. అయితే మృతదేహం ఇండియాకు తీసుకరావడానికి రావడానికి చాలా ఖర్చు అవుతండగా పేద కుటుంబం కావడం తో గ్రామంలో ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలు అప్పటి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రవిశంకర్ స్వంత ఖర్చులతో మిత్రులుచెలిమెల రమేష్ సహకారంతో మృతదేహాన్ని అతి కష్టం మీద గుమలాపూర్ తీసుకువచ్చారు. అక్కడ కంపెనీలో చనిపోవడంతో ఇన్సూరెన్స్ డబ్బుల కోసం 6 నెలల నుండి ఎంబసీ తో మాట్లాడి 15 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ డబ్బులు గుర్రం వెంకట్ స్వామి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జడ్పిటిసి సౌజన్య వినయ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మండలశాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిసవవేణి రాజశేఖర్ గౌడ్. ముద్దం కుమార్,మధిర రాజమౌళి,మండల లక్ష్మయ్య, లింగాల ఆనంద్,కొలపురి హనుమయ్య,మండల శ్రీనివాస్ తాళ్లపల్లి పరశురాములు, కొమ్ము మల్లేశం, గద్దె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కు సన్మాన కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**సూర్య, చొప్పదండి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగనున్న గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం, తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘన సన్మాన కార్యక్రమం మార్చి 10వ తేది ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల నుండి వి కన్వెన్షన్ బొమ్మకల్ బైపాస్ రోడ్డు కరీంనగర్ లో జరుగుతుందని గౌడ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానిస్తూ మంగళవారం చొప్పదండి మండల కేంద్రంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి గౌడ సోదరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నాయకులు కరీంనగర్ మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సుడా డైరెక్టర్ %డ% ఎలగందల్ ఎంపిటిసి మంద రమేష్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ దూలం బాలాగౌడ్, చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు బొడిగె నందయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, చేపూరి శ్రీనివాస్ గౌడ్, బొడిగె హన్మంతు గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, బైరగొని కృష్ణ, ముద్దం మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాచర్లకు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వరించేనా ?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో పొన్నం ప్రభాకర్ ముఖ్య అనుచరుడిగా తిమ్మాపూర్ మండలానికి చెందిన మాచర్ల అంజయ్య గౌడ్ కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా రోజులలో కాంగ్రెస్ పార్టీలో ఉండి విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పార్టీ అధికారంలో ఉండి కూడా ఎలాంటి పదవులు రాకున్నా పార్టీలోనే కొనసాగారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ముఖ్యపాత్ర పోషించి తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ ద్వారా ఉద్యమంలో పాల్గొన్నారు. తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన పార్టీనే నమ్ముకొని అందులోనే కొనసాగుతూ పార్టీ ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపు ఇచ్చిన ఆ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా పనిచేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై అనేక ఉద్యమాలు ,పోరాటాలు చేసి ఆర్థికంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీని మాత్రం వీడలేదు. అలాగే జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా అనేక బీసీ ఉద్యమాలలో పాల్గొన్నాడు. ప్రస్తుత మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి ,అలాగే మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ రికి ముఖ్య అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీ లో ముఖ్యపాత్ర పోషించాడు. కావున కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మాచర్ల అంజయ్య గౌడ్ ను వరించేనా అని తన అనుచరులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## విద్యార్థినులు స్వయంశక్తి సాధించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన రావు

**సూర్య, వీణవంక**

ప్రస్తుత కాలంలో విద్యార్థినులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించి స్వయంశక్తివంతులుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వివిఎస్ జనార్ధన రావు ఉద్బోధించారు. వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్ లో మంగళవారం గర్ల్ చైల్డ్ ఎంపవర్ మెంట్ క్లబ్ ను ప్రారంభించి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థినులు సమాజం నుండి ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, చట్టపరంగా వారికున్న హక్కులు గూర్చి అవగాహన కలిగి ఉండాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలని, అవసరం అయినప్పుడు పెద్దలు, అధికారుల సాయం తీసుకోవాలని, తమ ఇంట్లో ఉండే మహిళలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి వహించాలని, అందివచ్చిన అవకాశాలు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న స్నేహిత కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. రానున్న పరీక్షలకు ఏకాగ్రతతో ఒత్తిడికి గురికాకుండా సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా. ఏ. వేణు గోపాల రెడ్డి, ఉపాధ్యాయులు హాఫీజుద్దిన్, శ్రీదేవి, శిరీష, అమతుల్ అయేషా పాల్గొన్నారు.






## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన స్పెషల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన స్పెషల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ శ్రీనిధి చిట్స్ ఆఫీసు కరీంనగర్లోలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ల లయన్స్ క్లబ్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డిస్టిక్ గవర్నర్ హనుమాన్ల రాజిరెడ్డి హాజరై లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుతున్నాయి.. ఎక్కడ అవసరం ఉంటే మనం అక్కడ సేవాందించడమే మన లైన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అలాగే ప్రస్తుతము కరీంనగర్లో దయాగ్నస్టిక్ సెంటర్ నడపబడు తుందని సిటీ స్కాన్ నడపబడుతుందని రేకుర్తిలో లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో అనేక రకము ల లైన్ సేవలు కంటి ఆపరేషన్ జరుగుతున్నాయని అన్నారు. వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఏమైంది ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత క్లబ్ అధ్యక్షులు అక్కనిపెల్లి అజయ్ వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లబ్ కార్యదర్శి మానువాడ శంకర్ నివేదిక సమర్పించారు ఈ సంవత్సరంలో జరిగిన కార్యక్రమం వివరాలను చదివి వినిపించారు అధ్యక్ష కార్యదర్శులు అక్కనిపల్లి అజయ్ కుమార్ ,మానువాడశంకర్ ని డిజి విజిట్ అడిషనల్ సెక్రటరీ దుద్దిల్ల నారాయణ రావును సన్మానించారు, ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కరీంనగర్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, రీజియన్ చైర్పర్సన్ పెద్ద విద్యాసాగర్ ,జోన్ చైర్పర్సన్ రాగి వందన, గోల్డెన్ టవర్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి ,శాతవాహన వైస్ ప్రెసిడెంట్ సైన్ల బాలయ్య, థర్డ్ ప్రెసిడెంట్ చిలుకూరి రాములు ,మార్కెటింగ్ చైర్మన్ పాశం నరసింహారెడ్డి , అడ్డవకేట్ బిరుదుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 12వ తేదీన ప్రారంభం కానున్న 30 రోజుల పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచించిన విధముగా రంజాన్ పండుగ ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని కోరుతూ మంగళవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టి డిపార్ట్మెంట్ చైర్మన్ మహ్మద్ తాజొద్దీన్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ నేతలతో కలిసి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లాలోని 4 మున్సిపాలిటిలు, 16 మండలాల పరిధిలోని మజీద్ లకు శానిటేషన్, వాటర్, కరెంట్ సప్లై, రాత్రివేలల్లో తగిన పోలీస్ భద్రత కల్పించాలని మరియు ఈద్గాలు, ఖబ్రస్తాన్ లను శుభ్రం చేయించగలరని జిల్లా కాంగ్రెస్ మైనార్టి సేల్ పక్షాన కోరినారు. నగరంలో 30 రోజులు పండ్ల దుకాణాలకు, హోటలు, ఫుట్పాత్ మీద వ్యాపారం చేసుకునే విధంగా చిరు వ్యాపారులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సహకరించాలని, నమాజ్ ప్రార్ధన సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు తరాబి నమాజ్ ప్రత్యేక సమాజ్ వెల్లేవారికి అసాంఘిక శక్తుల నుండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీస్ భద్రత కల్పించాలని కలెక్టర్ కి అందజేసిన లేఖ ద్వారా కోరినారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ నాయకులు లయిక్ ఖాద్రి, ఖాజా ఖాన్, జమీల్ అహ్మద్, మహమ్మద్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## 17న మాధవ పురుషుల పొదుపు సంఘం మహాసభ

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 17వ తేదీ ఆదివారం మాధవ పురుషుల పొదుపు సంఘం పదవ వార్షిక మహాసభ హుజురాబాద్ లో నిర్వహిస్తున్నట్లు సంఘం పర్యవేక్షకులు తొర్రి రవి తెలిపారు. మహాసభకు సభ్యులు సకాలంలో హాజరై సంఘ ఆదాయ, వ్యయాలను సభ్యులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12న ఎన్నికల కోసం నామినేషన్ దాఖలు చేయాలని, 13న పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన అదే రోజు ఎన్నికల నిర్వహణ జరుగుతుందని ఆయన తెలిపారు. మహాసభకు తప్పనిసరిగా సభ్యులంతా హాజరుకావాలని ఆయన కోరారు.

# కుటుంబ వ్యవస్థ తోనే దేశానికి గుర్తింపు

**- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**

**సూర్య జగిత్యాల టౌన్**

ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా ఉన్న మన కుటుంబ వ్యవస్థనే భారత దేశ గుర్తింపుకు కారణమని, ఆ కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక సమసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో మంగళ వారం కుటుంబ సమ్మేళనాన్ని నిర్వహించారు. జగిత్యాల మండలం పొరండ్ల భీమన్న దేవాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పాల ప్రసాద్ మాట్లా డుతూ ప్రపంచంలో ఏ దేశంలో కూడా మన లాంటి కుటుంబ వ్యవస్థ ఉండదని తెలిపారు. అందుకే ప్రపంచ దేశాలు భారతదేశ సంస్కృతి,



సాంప్రదాయాలవైపు మొగ్గు చూపుతున్నారని వివరించారు. ప్రాచీన కాలం నుండి కుటుంబంలో గోమాత కూడా ఒక భాగమని, కుటుంబ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి గోమాత మూలమని తెలిపారు. సమాజంలో కులపరమైన వ్యత్యాసం లేకుండా సామాజిక సమరసత వైపు అడుగులు వేయాలని సూచిం చారు. సమాజంలోనీ కులాలు మన సామాజిక అవసరాలు తీర్చడం కోసం ఏర్పడ్డాయే తప్ప సమాజాన్ని విభజించడానికి కాదని తెలిపారు. రామాయణ కాలములో ఎలాంటి కుల వివక్షత లేదని, దానికి శ్రీరామచంద్రుడే నిదర్శనమని తెలిపారు. కుల వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమరసతా వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరము లచ్చన్న మాతృమూర్తి శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి సోమిరెడ్డి భూమరెడ్డి, గీత ఆశ్రమ నిర్వాహకులు వేముల రాజిరెడ్డి, అశోక్ రావు, వేముల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## రూ. 5వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలోని 20 లక్షల మంది విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు రూ. 5వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు చెల్లించకుండా పెండింగ్?లో పెట్టడంతో కాలేజీ యాజమాన్యాలు స్టూడెంట్లను ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. యాన్యువల్ ఎగ్జామ్స్ టైం కావడంతో హాల్ టికెట్లు ఇవ్వబోమని చెబుతున్నాయన్నారు. మొత్తం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నాయని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నిరుద్యోగుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొండిగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, రాష్ట్ర యూత్ కో-ఆర్డి నేటర్ హృషికేష్ బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుల రాజీనామా

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో కష్ట నష్టాలను అనుభవిస్తూ కూడా పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశామన్నారు. అయితే జగిత్యాలలో పార్టీ కోసం ఎలాంటి పని చేయనివారికి పదవులు కట్టబెట్టారని ఆరోపించారు. ఇలాంటి నియంతృత్వ ధోరణి, అహంకార పూరిత ప్రవర్తన గల నాయకత్వంలో పని చేయలేమని మూకుమ్మడి గా రాజీనామాలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జి ఆర్ దేశాయి, హరి అశోక్ కుమార్, పుల్లూరి సత్యనారాయణ, సిరిపురం జితేందర్, నాగుల కిషన్ గౌడ్, ఎలాగందుల రవి, పడాల శ్రీనివాస్, సింగం గంగాధర్, సతీష్ రాజ్, శివ ప్రసాద్, వాసాల వెంకటేశ్వర్లు, ఎం డి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 11న తై బజారు వేలం పాట

**సూర్య -కోరుట్ల**

ఈనెల 11న మున్సిపల్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉదయం 11 గంటలకు తైబజార్ బహిరంగవేలంపాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు కమిషనర్ కోరుట్ల మున్సిపల్ పేరున ధరావత్తు 50,000 సాల్వెన్సీ సర్టిఫికెట్ తో రెండు లక్షలు లేదా 20,000 డిడి రూపంలో చెల్లించి అట్టి డిడిని ఈనెల 10న సాయంత్రం ఐదు గంటలకు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ తెలిపారు.

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల నాగరాజు**

**సూర్య జగిత్యాల**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఆయన తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జగిత్యాల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల నాగరాజు తెలిపారు. తెలంగాణ బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఏఐసిసి జాతీయ సోషల్ మీడియాసభ్యురాలు డాక్టర్ గిరిజా షెట్కార్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి లకు పిర్యాదు చేశారని నాగరాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎనలేని కృషిచేయడమే కాకుండా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బిసి నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే నైతిక హక్కు బండి సంజయ్ కుమార్ కు లేదన్నారు. ఇటువంటి మాటలు పునరావృతమైతే సహించేదిలేదని నాగరాజు హెచ్చరించారు. బండి సంజయ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ను గిరిజా షెట్కార్ కోరినట్లు, అలాగే మంత్రి తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ను కోరినట్లు ఆకుల నాగరాజు వివరించారు.

## శివగాన స్వరాభిషేకంలో పాల్గొనాలి

**- ఎమ్మెల్సీ జీ వన్ రెడ్డిని ఆహ్వానించిన గాయకుడు నక్క రాజు**

**సూర్య జగిత్యాల టౌన్**



ఈనెల 8 మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ గాయకుడు నక్కరాజు నిర్వ హించే 24 గంటల నిర్విరామ మహదృఢ సంకల్ప శివ గాన స్వరాభిషేకం కార్య క్రమంలో. పాల్గొనాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని కోరారు. మంగళవారం జగిత్యాల లోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు గడ్డం రమేష్ తో కలిసి నక్క రాజు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో మాహా శివరాత్రి స0ధర్భంగా ప్రముఖ గాయకులు, బుగ్గారం వాస్తవ్యులు నక్క రాజు ఈనెల 8న ఉదయం 8 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ద్వాదశ వసంతాలలో భాగంగా 6వ సారి మాహాదృఢ సంకల్ప శివ గాన స్వరాభిషేకం కార్యక్రమం ఉంటుందని కోరగా ఒకమంచి ఆధ్యాత్మిక కార్యక్రమం తప్పకుండా పాల్గొంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారని రాజు చెప్పారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన లక్ష్మీదేవిపల్లి గ్రామస్థులు

**సూర్య జగిత్యాల**

సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో నల్ల పోచమ్మ దేవి ఆలయం వద్ద 1 లక్ష 50 వేల నిధులతో బోర్ మోటర్ మంజూరు చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మంగళవారం కలిసి శాలువా తో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు చిట్ల రమణ, మ్యాకల శేఖర్, మైలారపు రాజం, మ్యాకల గంగా లచ్చం, మైదారపు రాజయ్య, కుంటాల చిన్నరాజం, కుంటాల శేఖర్, మ్యాకల వెంకటరాజం, పసుల రాజు, గంగాధర్ ,రిషెందర్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపరంగా చర్యలు

**సూర్య జగిత్యాల**

వయోవృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూరం వేణుగోపాల్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్ను కలిసారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవిర్భావ ప్రత్యేక సావనీర్ ను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సిటీ జేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సీనియర్ సిటిజెన్లపై జరుగుతున్న వేదింపులను సిఐ దృష్టికి తీసుకెళ్లారు. సిఐ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్లను వేధింపులకు గురిచేసే వారిపై పోలీసు శాఖ పరంగా కౌన్సెలింగ్ చేసి, తగు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పట్టణ అధ్యక్షుడు పి. సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాదర్, ఎం డి. యాకుబ్, పుల్లూరి సత్య నారాయణ, పడాల శ్రీనివాస్, ములస్తం శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## గోవింద్ పల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవగాహన సమావేశం

**సూర్య గొల్లపల్లి**



మండలంలోని గోవిందు పల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు గృహహింస చట్టం, వరకట్న నిషేధం, బాల్యవివాహాలు, మహిళా సాధికారత, లింగ వివక్షత, లింగ సమానత్వం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి 181 అందించే సేవలు, 1098 చైల్డ్ హెల్ప్ నెంబరు, గ్రామాలలో తప్పకుండా వినియోగించవలనని ఆడపిల్లల అక్రమ రవాణా ఆడపిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, జ్యోతి, హెల్త్ సూపర్వైజర్ ద్వారక, ఫీల్డ్ అసిస్టెంట్ వనిత, అంగన్వాడీ టీచర్స్ సరోజన, పద్మ, ఆశా వర్కర్ విజయలక్ష్మి, బాలింతలు తల్లులు పాల్గొన్నారు

## జాతర స్పెషల్ బస్ ప్రారంభం

**సూర్య మేడిపల్లి**



వేములవాడ రాజన్న జాతర సందర్భంగా మంగళవారం రోజు మోత్కురావు పేట్ నుండి చందుర్తి మీదుగా వేముల వాడకు బస్ ట్రయల్ రన్ ను నిర్వహించారు. మోత్కురావు పేట్ చందుర్తి మధ్య ఉన్న ఘాట్ రోడ్ ను మరమ్మత్తు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఈ సందర్భంగా మేడిపల్లి, బీమారం రెండు మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమారం మేడిపల్లి రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీర టి మల్లేశం, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, మొత్కురావు పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మొగుళ్ళ మధు, భుమల మల్లేశం, గోవిధారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నల్లపు శేకర్, లింగాల తిరుపతి, రాజలింగం పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గుగ్గిల్ల గంగారాం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

## -ఎన్నికల నియమావళి పై అధికారులు, సిబ్బంది కి అవగాహన తప్పనిసరి

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**2 సూర్య-గోదావరిఖని:** రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు పెద్దపల్లి, మంచిర్యాల జూన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ కమిషనరేట్ కార్యాలయంలో రెండు జోన్ ల పరిధిలోని రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా శాఖల అధికారులతో పాటు పోలీస్ అధికారులతో రాబోయే లోక్ సభ ఎన్నికల నిర్వహణ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నియోజకవర్గాల వారిగా సరిహద్దు వివరాలు, చెక్ పోస్ట్ ల ఏర్పాటు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్, నార్మల్ పోలింగ్ స్టేషన్ ల పై ఎల్.డబ్ల్యూ.ఈ ప్రభావిత ప్రాంత పోలింగ్ స్టేషన్ ల వద్ద భద్రత, రూట్ మొబైల్ టీమ్స్, బందోబస్తు, ఎస్.ఎస్.టి టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తరువాత ఈవీఎం ల భద్రత, ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ భద్రత, ఇతర ప్రభుత్వశాఖల సంబందించిన అధికారుల విధులపై సమన్వయం తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా పోలీసులు ఎన్నికల సంఘం నియంత్రణలో, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికల సమయంలో ఎటువంటి పొరపాట్లు జ ం ు ౧ ౕ క ౕ ు ం డా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ అవగాహన, పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు.



మావోయిస్టు ప్రభావిత ప్రాంతం లోని మోస్ట్ ఎఫెక్టెడ్ పోలింగ్ స్టేషన్ లను గుర్తించి, బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ ను చెక్ చేసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, గత ఎన్నికల సమయంలో పోలింగ్ నెమ్మదిగా జరిగి సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాలను, కారణాలను గుర్తించి అట్టి సమస్య మరల రాకుండా చూడాలని సూచించారు. ఐడి లిక్కర్, గంజాయి, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నిల్వ లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయం తో పనిచేయాలని, అబ్కారి శాఖా వారి సమన్వయంతో సంయుక్తంగా దాడులు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యమని, పోల్టికల్ వైలెన్స్, దాడులు, శాంతి భద్రతల సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, చిన్న చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని సీపీ చెప్పారు. ఇంటర్ స్టేట్, డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ లవద్ద సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని, చెక్ పోస్ట్ లను అధికారులు రోజు తనిఖీ చేయాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మంచిర్యాల ఆర్డీఓ వి.రమేష్, మంథని ఆర్డీఓ హనుమా నాయక్, టి.రాజలింగు, ఇతర శాఖల అధికారులు పి.చంద్రకళ, రంగా రావు, సంతోష్ కుమార్, శ్రీనివాస్, కుమార్ స్వామి, వాసంతి, దేవి లక్ష్మి నారాయణ, టి.రాజేంద్ర సాయి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో అన్ని వసతులతో సుందరంగా తీర్చిదిద్దుతాం

### -చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదిద్దుతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం చొప్పదండిలోని బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలపై హెచ్ ఎం శ్రీనివాస్ తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న సైన్స్ ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేస్తామని చెప్పారు. పాఠశాలలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు రాస్తున్న పరీక్ష తీరును పరిశీలించారు. 9వ తరగతి గదిని కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఆ ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి తహసిల్దార్ జక్కని నరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేష్

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన తాళ్లపల్లి రమేష్ గౌడ్ ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ తెలిపారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం, ఐక్యత కోసం సంఘం పెద్దలు చెప్పిన విధంగా కృషి చేస్తానని నూతన జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దశరథం, శ్యామ్, రేవంత్ కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జంకి మోడల్ స్కూల్ బస్సు కోసం కరీంనగర్ ఆర్ఎం కు వినతి

**02 సూర్య గన్నేరువరం**

కరీంనగర్ బస్ డిపో నుండి ఉదయం గుండ్లపల్లి కొండాపూర్ పీచుపల్లి వడ్లూర్ మీదుగా బెజ్జంకి మోడల్ స్కూల్ వరకు, సాయంత్రం కరీంనగర్ బస్ డిపో నుండి గుండ్లపల్లి మీదుగా బెజ్జంకి మోడల్ స్కూల్ ,బేగంపేట, వడ్లూర్, పీచుపల్లి, కొండాపూర్, గుండ్లపల్లి కరీంనగర్ వరకు మోడల్ స్కూల్ బస్సు వేయించుట కొరకు మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి విన్నవించడం జరిగింది. కరీంనగర్ ఆర్ఎం సూచరిత,డిప్యూటీ ఆర్ఎంను కలిసి అట్టి లేఖను వారికి అందించి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని బస్సు నడిపించాలని కోరగా సానుకూలంగా స్పంచించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుంది .ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్, జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాదిక్ ,నాయకులు మాంకాల ప్రవీణ్ కుమార్, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## కొత్తపల్లి పురపాలక సంఘం ప్రత్యేక సమావేశము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి పురపాలక సంఘం కార్యాలయములో మంగళ వారం రోజున ఆర్థిక సంవత్సరం 2024-25 అంచనా ఆదాయ, వ్యయములు, 2023 -24సంవత్సరం సవరణ అంచనా ఆదాయ, వ్యయముల బడ్జెట్ ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయనైనది. ఇట్టి కార్యక్రమములో చైర్పర్సన్ రుద్ర రాజు,కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబర్స్, మున్సిపాలిటి కమీషనర్ సి. హెచ్. రమేష్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఏర్పాటు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలో నూతనంగా మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కమిటీ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగినది. గన్నేరువరం మండలం ఇంచార్జ్ భామండ్ల రాజు మాదిగ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా తుంగ ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ హాజరై మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఎమ్మార్పీఎస్ గన్నేరువరం మండల అధ్యక్షునిగా కొంకటి సాయి గణేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా బామండ్ల చందు మాదిగ నియమించడం జరిగినది.ఈ కమిటీ ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దురి లక్ష్మణ్ మాదిగ,మద్దురి మహేందర్ మాదిగ, కొంకటి శివకృష్ణ మాదిగ,భామండ్ల అరుణ మాదిగ,భామండ్ల వంశీ మాదిగ,భామండ్ల అరవింద్ మాదిగ తదితరులు పాల్గొన్నరు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాల బాలికల వసతి గృహంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మహిళలకు సంబంధించిన చట్టాల పై అవగాహన ఏర్పరుచుకోవాలని, వైవాహికానికి సంబంధించిన కేసులు ఎక్కువ అవుతుండడం బాధాకరమని, గృహహింస నిరోధక చట్టం, పనిచేసే ప్రదేశాలలో మహిళలకు రక్షణ చట్టం, మహిళలకు సంబంధించిన ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు, భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి,చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా వసతి గృహం లో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్,వసతి గృహం నిర్వాహకులు పాల్గొ న్నారు.

## ఎంవిఐ వేణును సత్కరించిన ట్రస్మా కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన కంచి వేణు ను మంగళ వారం ట్రస్మా నాయకత్వం శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరె%శీ% సంజీవ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్, మాడిశెట్టి ప్రసాద్, తిరుపతి యాదవ్, పరాంకుశం కిరణ్ కుమార్, కామని రవీందర్, పిల్లల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఎదుగుదలకు దోహదం

### - ఎస్ఐ రాజు

**సూర్య, హుజురాబాద్**



కుట్టు శిక్షణ ద్వారా మహిళల, వారి కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు దోహదం అవుతుందని హుజురాబాద్ ఎస్ఐ రాజు గౌడ్ అన్నారు. మంగళ వారం హుజురాబాద్ పట్టణంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ వల్ల మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. బాలవికాస సంస్థ కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కో - ఆర్డినేటర్ సరళ, సెంటర్ మేనేజర్ ఎండి. ఖాజాబీ, లీలా, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు

**- ఫిబ్రవరిలో 956 మంది పై కేస్ లు నమోదు - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గడిచిన నెల రోజులో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 956 మంది వ్యక్తులకు పట్టుకో వడం జరిగింది అని ఇందులో 233 మంది వ్యక్తులకు కోర్టు ద్వారా 198400/- రూపాయల జరిమానలు విధించడం జరిగిందిని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల



నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు , ట్రాఫిక్ నిబంధ నలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లి తండ్రులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.






## నేత కార్మికులకు నిరంతర పనిని కల్పించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా పవర్లూమ్ కార్మికులతో సమావేశం నిర్వహించి కార్మికులకు 365 రోజులు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ తెలిపారు. సిఐటియు కార్యాలయంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం నక్క దేవదాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ మార్చి ఏడవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటనలో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నివారణ, కార్మికుల నిరంతరం ఉపాధి కొరకు కార్మికులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరారు.కార్మికులకు,ఆసాముల కు 365 రోజుల ఉపాధి భరోసా కల్పించాలని నేడు కొత్త బస్టాండ్ తెలంగాణ చౌక్ వద్ద ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఉదయం 9 గంటలకు బివై నగర్ సిఐటియు కార్యాలయంలో వద్దకు పవర్లూమ్ కార్మికులు, వార్పిన్,వైపని ,గుమస్తాలు, జాఫర్లు,కండెలు చుట్టేవాళ్ళు కార్మికులుఅందరూ రావాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సిరిమల్లె సత్యం,గుండు రమేష్,ఒగ్గు గణేష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేకే మహేందర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలి సమాజంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి దిష్టిబొమ్మను పద్మశాలి కులస్తులు దగ్ధం చేశారు. రెండు రోజులుగా సోషల్ మీడియాలో పద్మశాలీల పై కేకే మహేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్న నేపథ్యంలో పద్మశాలి సమాజం లోని కొంత మంది కేకే వ్యాఖ్యల్ని ఖండిస్తూ మంగళవారం స్థానిక నేతన్న చౌరస్తా వద్ద కేకే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు గుండ్లపల్లి పూర్ణచందర్, బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ పద్మశాలి సమాజాన్ని అగౌరవ పరిచే విధంగా మాట్లాడిన కేకే మహేందర్ రెడ్డి రేపటిలోగా సిరిసిల్ల సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే ఏడో తారీఖున సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## ఈనెల 11న ఇసుక కుప్ప బహిరంగ వేలం

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 20 ట్రాక్టర్ల ఇసుకను ఇల్లందకుంట ఎస్ హెచ్ ఓ స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయంలో నిలువ చేశారు. అట్టి ఇసుక కుప్పను ఈనెల 11న ఉదయం 11-30 గంటలకు వేలం వేయుటకు నిర్ణయించడమైనదని కావున ఆసక్తి గలవారు ఈనెల 11 లోపు కుప్పకు రూ. 1650 చొప్పున ధరావత్ సొమ్మును "తహసిల్దార్ ఇల్లందకుంట" పేరున డిడి రూపేన చెల్లించి వేలంలో పాల్గొనగలరని కోరుచున్నారు.



## పద్మశాలీల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్న నాయకులు

**- నాగుల శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలీలపై ఏ రాజకీయ నాయకుడు అసభ్యంగా మాట్లాడిన పద్మశాలి సంఘ సభ్యులు సకాలంలో స్పందించాలని గతంలో అధికార పార్టీలో ఉన్నవారు కూడా ఇలాగే మాట్లాడితే ఎవరు కూడా మాట్లాడలేదని బిజెపి పట్టణాధ్యక్షు డు నాగుల శ్రీనివాస్ ఆరోపించారు. సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్నటి రోజున పద్మశాలి సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లేకపోయినా మిగతా సభ్యులు స్పందించిన తీరు మహా అద్భుతం కానీ వీళ్లు ప్రతి రాజకీయ నాయకుడు చేసిన వ్యాఖ్యలపైన స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. పద్మశాలి సమాజాన్ని బలోపేతం చేయాలనుకునే వాళ్ళు రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడిన తీరు సమాజం తలదించుకునేలా ఉందని బతుకమ్మ చీరల పేరిట దొబ్బి తిన్నవాళ్ళు కొంతమంది ఉన్నారని వారందరిపై విచారణ చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏనగంటి నరేష్,కొండ నరేష్, ఊరగొండ రాజు,మోర శ్రీ హరి,గాజుల సదానందం, కోడం శ్రీనివాస్,మోర రవి,సుంకరి బాలకిషన్, వేముల పోశెట్టి,సుంచు ప్రకాష్,చొప్పదండి శ్రీనివాస్,బండారి వెంకటేశం,మహేశుని అనిల్,రచ్చ రాహుల్ పాల్గొన్నారు.

## రాజకీయ చదరంగంలో కులాన్ని తాకట్టు పెట్టను

**- పద్మశాలీల మనోభావాలు దెబ్బతింటే తన వాక్యాల్ని వెనక్కి తీసుకుంటున్న.. కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజకీయ చదరంగంలో కులాన్ని తాకట్టు పెట్టనని, సందర్భోచితంగా మాట్లాడిన వ్యాఖ్యల్ని కొందరు రాజకీయ లబ్ధికి వాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను మాట్లాడిన వ్యాఖ్యల్ని కొందరు రాజకీయ లబ్ధి కోసమే వాడుతున్నారని, ఎప్పుడైనా పద్మశాలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,వారి సంక్షేమం కోసమే ఆలోచిస్తానని అన్నారు. ఏది ఏమైనా పద్మశాలి వర్గానికి, వారి కులాల మనోభావాలు దెబ్బతింటే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుం టున్నట్లు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత,ఎల్ల లక్ష్మీనారాయణ, కోడం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో స్థానిక పదవ వార్డు చిన్న బోనాలలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు చల్ల హరికృష్ణతో సుమారు150 మంది అనుచరులతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఈ కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,వైద్య శివప్రసాద్,గడ్డం నరసయ్య,సూరదేవరాజు,జలగం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## అసత్య ప్రచారాలు చేస్తూ సమాజాన్ని పక్కతోవా పట్టించొద్దు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఏ వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేయలేదని కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ అన్నారు. పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలీలపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇది సరైన పద్ధతి కాదని గతంలో కూడా అధికార పార్టీకి చెందినవారు తప్పుడు మాటలు మాట్లాడిన వారి విజ్ఞతకే వదిలేసామని ఈనాడు కూడా వాళ్లను డిమాండ్ చేయలేదని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి విషయంలో కూడా పద్మశాలిలకు ఎలాంటి సంబంధం లేని మాటలు మాట్లాడాడని కావాలని వారి వాక్యాలను కట్ పేస్ట్ చేసి సోషల్ మీడియా లో వైరల్ చేశారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ పద్మశాలి మహిళా అధ్యక్షురా లు కాముని వనిత,లక్ష్మీ నారాయణ,ఆడెపు చంద్రకళ, పంతం రవి,సామల దేవదాస్,కోడం అమర్నాథ్,రాపల్లి కళ్యాణ్,తాటి పాముల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం పేదలకు వరం

**- ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని శనివారంపేట గ్రామం లో విద్యుత్ అధికారులు, గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి గృహ జ్యోతి కి అర్హులైన పేద కుటుంబాలకు జీరో బిల్లు రశీదులను ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి అందించారు. ఈ సంధర్భంగా హిమ్మత్ రావుపేట ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ను అమలు చేయడం జరిగింది అని అన్నారు. గృహ జ్యోతి పథకం అనేది పేద ప్రజలకు ఒక వరం లాంటిది అని చెప్పారు. దీని ద్వారా లబ్ది పొందుతున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. గృహ జ్యోతి పథకం ను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బందరు ఎల్లవ్వ, సురకంటి లింగారెడ్డి, బందరు ఆనందం,గోలి ఐలయ్య, విద్యుత్ అధికారులు శంకర్ నాయక్, సురేష్, గ్రామ ప్రజలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణనికి చెందిన బత్తిని శ్రీను మంగళవారం మృతి చెందగా వారి కుటుంసభ్యులకు గౌడ యువజన సంఘం తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. బత్తిని శ్రీనివాస్ వాళ్ళది పేద కుటుంబం కావడంతో గౌడ్ యువజన సంఘం బాసటగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘా సభ్యులు బత్తిని ప్రశాంత్, పుదరి మధు, బొమ్మగని రజింత్, బోడిగే వెంకన్న , బోడిగే గంగరాజు,బోడిగే శ్రావణ్, జగిరి సాయి గణేష్, కట్ల ఉప్పెందర్,బోడిగే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ధి..

## - ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలలబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్‌లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాక రతో కలిసి సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్ధిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ పలు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి క్రింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేయడం జరుగుతు న్నదని, ప్రజా పాలన



దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవచ్చని పేర్కొ న్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియో గించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకనూ లబ్దిదారులు ఉన్నట్లయితే వారి వివరాలను సాఫ్ట్ వేర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటి సి.ఈ.ఓ.రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఈ.డి.యం. మమత, మునిసిపల్ కమిషనర్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 12వ తేదీన ఎన్నికల శంఖారావం పూరించనున్న కెసిఆర్

## - పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలి

## - కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల శంఖారావం కరీంనగర్ నుండి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఈ నెల 12 న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభ స్థల ఏర్పాట్లను కరీంనగర్ లోకసభ అభ్యర్థి బి వినోద్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కరీంనగర్ అంటే కెసిఆర్ కు సెంటిమెంటు జిల్లా అని కరీంనగర్ నుండి ఏ కార్యక్రమం చేపట్టిన విజయవంతం అవుతుందని.. కెసిఆర్ కు కరీంనగర్ ప్రజలతో ఎంతో అనుబంధం ఉందని..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుటకు కెసిఆర్ కరీంనగర్ నుండి శంఖారావం పూరించారని అన్నారు.ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో సింహ గర్జనతో ప్రారంభించామని... ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో రైతుబంధు దళిత బంధు పథకాలను ఇక్కడినుండే ప్రారంభించారని గుర్తు చేశారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం పై అసత్యాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై మూడు నెలల్లోనే తెలంగాణ ప్రజలకు విసుగు వచ్చిందని తెలంగాణ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు .12వ తేదీన జరిగే ఎన్నికల్లో ఇదే కరీంనగర్ నుండి మరోసారి శంఖారావం పూరించనున్నరని..కెసిఆర్ అధినేతగా ఉండాలని తెలంగాణ ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ గళం వినిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో మేయర్ సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు వి రామక్రిష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ కార్పొరేటర్లు ఐలందర్ యాదవ్, గందె మహేష్ వీర్ల వెంకటేశ్వర్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు పొన్నం అనీల్ గౌడ్ ఏనుగు రవీందర్ రెడ్డి,డా. అమిత్ కుమార్, జమీలుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలి అర్హులకు అన్యాయం జరగవద్దు

## - వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజా పాలన దరఖాస్తుల్లో తప్పొప్పుల సవరణకు కోసం ఏర్పాటు చేసిన సేవ కేంద్రాలు సమర్థవంతంగా పని చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎనర్జీ సెక్రటరీ, ట్రాన్స్కో జెన్కో సిఎండి రిజ్వి, సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ సూచించారు. హైదరాబాద్ లోని చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్లతో ప్రజాపాలన సేవ కేంద్రాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజ్వి, డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల సవరణను పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు. అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరగవద్దని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సబ్సిడీ, గృహాలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి పథకాల అమలులో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల్లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మీటర్ నంబర్ సరిగా లేకుంటే మరోసారి చెక్ చేసుకుని సరి చేయాలని సూచించారు. అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని పేర్కొన్నారు. పలు అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జెడ్పి సిఈఓ శ్రీనివాస్, డిపిఓ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

# అత్యంత వైభవంగా నిర్వహించాలి

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా

**సూర్య ధర్మపురి:**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. మంగళవారం స్థానిక టీటీడీ ధర్మశాల యందు కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులచే సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 నుండి ఏప్రిల్ 1 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలను గత సంవత్సరం నిర్వహించిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం కూడా అంతకు మించి నాణ్యమైన సేవలందిస్తూ బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని అన్నారు. పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసి, మున్సిపల్, విద్యుత్, అగ్నిమాపక, పౌర సంబంధాలు, ఎండోమెంట్, గ్రామీణ మంచినీటి సరఫరా, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, మత్స్య శాఖ, రెవెన్యూ, తదితర శాఖల సమన్వయ సహకారంతో బ్రహ్మో త్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు ప్రణాళికలు, ఏర్పాట్లతో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సారి ఉత్సవాలకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ వినియోగించ కుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో భక్తులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, క్యూలైన్ల నిర్వహణ, నిరంతర బందోబస్తు ఏర్పాటు 350 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని



తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంలో పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు, టెంట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. శాశ్వత ప్రాతిపదికన సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలం సందర్భంగా భక్తులకు దేవాలయం, గోదావరి నదీ తీరం, కోనేరు ప్రాంతం, తదితర ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని స్వచ్ఛంధ సంస్థల సహకారం తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు తీసుకునే జాగ్రత్తలకు సంబంధించిన సలహాలు, సూచనలు తెలిపే విధంగా ప్రచార సామగ్రిని పంపిణి చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం కోసం రాష్ట్రంలోని బస్సులపై బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార సామాగ్రిని అంటించాలని, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన బస్సులను సమకూర్చాలని తెలిపారు. ధర్మపురి పట్టణ ప్రాంతంలోని అన్ని వార్డులలో, గోదావరి పరివాహక ప్రాంతంలో, భక్తులు బస చేసే ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, ముఖ్య కూడళ్ళలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించడానికి మూడు షిఫ్టులలో సిబ్బందిని నియమించాలని సూచించారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో విద్యుత్ సరఫరలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా అగ్నిప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు సంభవించినపుడు తక్షణ చర్యలు చేపట్టడానికి అగ్ని మాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. దేవాలయానికి సంబంధించిన, బ్రహ్మోత్సవాల వివరాలను ఎప్పటికప్పుడు భక్తులకు తెలిసే విధంగా వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎస్పి రఘు చందర్, ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, రెనవేశన్ కమిటీ సభ్యులు వేముల నరేష్, చుక్క రవి, తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బిజెపి నేత మహేందర్..?

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలంలో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిజెపి నాయకుడు నేరెళ్ల మహేందర్ గౌడ్ త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. హుజురాబాద్ మండలం చెల్పూరు మేజర్ గ్రామంలో రెండుసార్లు సర్పంచ్ గా ఎన్నికైన ఆయన మొదట్లో కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా ఉన్నాడు. కాంగ్రెస్ పార్టీలో పని చేసినప్పుడు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంపై, మంత్రి ఈటల రాజేందర్ పై విమర్శలు చేసేవాడు. సమస్య ఉన్నప్పుడు దాని కోసం ఎదుటి పార్టీ నాయకులను విమర్శించడంలో వెనుకాడే వాడు కాదు. గతంలో చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి లకు అత్యంత సన్నిహితుడుగా ఉండే వాడు. వివిధ కారణాల వల్ల పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డికి, తిరుమల సురేందర్ రెడ్డి కి దూరమయ్యారు.



హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి వెళ్లి మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు మద్దతు పలికారు. బిజెపి లో ఉన్న సమయంలో అధికార పార్టీ టిఆర్ఎస్ పై విమర్శలు చేసేవారు. కాగా ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హుజురాబాద్ గజ్వేల్ లో పోటీ చేయడం రెండు చోట్ల ఓడిపోవడంతో బిజెపి నాయకుల్లో నైరాస్యం నెలకొంది. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ఈటల రాజేందర్ మల్కాజిగిరి నుండి ఎంపీగా పోటీ చేస్తుండడంతో హుజురాబాద్ కు ఆయన దూరమైనట్లేనని బిజెపి నాయకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిజెపిలోని పలువురు నాయకులు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఈనెల 10వ తేదీన గౌడ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్న పూర్ణం ప్రభాకర్ గౌడ్ కు గౌడ సంఘం తరపున ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. ఈ సమ్మేళనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కు అత్యంత సన్నిహితుడైన నేరెళ్ల మహేందర్ గౌడ్ ముందుండి అన్ని ఏర్పాట్లను చూస్తున్నారు. ఇదే సందర్భంలో బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్ లో మహేందర్ గౌడ్ వెళ్లనున్నట్లు తెలిసింది.



## మహిళల అభ్యున్నతి కోసం బిజెపి మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

**- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, శక్తి వందన్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ శోభారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తుందని, ముఖ్యంగా మహిళా స్వయం సహాయక బృందాలు నిలదిక్కుకునేలా అనేక కార్యక్రమాలు చేపట్టిందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్య వర్గ సభ్యురాలు, శక్తి వందన్ స్టేట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శోభా రెడ్డి తెలిపారు.. మంగళవారం కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో శక్తి వందన్ ప్రోగ్రాం సన్నాక సమావేశం పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్లతో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వం దేని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా శక్తి వందన్ ప్రోగ్రాం ద్వారా మహిళలకు మరింత చేరువ కావడానికి బిజెపి శ్రేణులంతా కృషి చేయాలన్నారు . బుధవారం రోజున ప్రధాని మోదీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా, శక్తి వందన్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా వి వో , సి అర్ పి ,స్వయం సహాయక బృందాల సభ్యుల ఉద్దేశించి మాట్లాడతారని తెలిపారు.ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనేలా బిజెపి శ్రేణులు తగిన కృషి చేయా లన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనా రాయణ, అసెంబ్లీ కన్వీనర్లు దుబాల శ్రీనివాస్, జగన్ రెడ్డి, శ్రవణ్, గౌతంరెడ్డి, పుప్పాల రఘు , కారండ్ల మధు, రాగి సత్యనారాయణ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనం వెంటనే చెల్లించాలి

**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**

**సూర్య, వీణవంక**

గ్రామపంచాయతీ కార్మికుల వేతనం వెంటనే చెల్లించాలని వీణవంక మండల అభివృద్ధి అధికారి, మండల అధికారికి మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు కండే సదయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కార్మికులకు అతి తక్కువ జీతంతో పనిచేస్తున్నారని, ఆ వేతనాలు కూడా సరైన సమయంలో ఇవ్వటం లేదని, కనీసం భార్య, పిల్లలను పోషించుకునే స్థితిలో లేరని, కొంత మందికి పని భారం ఎక్కువ చేస్తున్నారని, రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తమకు సమయంను కుదించాలని వారి కోరారు. గతంలో కూడా సమయానికి డబ్బులు రాక చాలా ఇబ్బందులు పడ్డామని, సర్పంచులను అడిగితే కార్యదర్శిని అడగమని, కార్యదర్శిని అడుగుతే సర్పంచ్ ని అడుగుమని నానా ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. అందుచేత పంచాయతీ కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, తక్షణమే తమకు వచ్చే జీతాలను వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో సమ్మెకు దిగే పరిస్థితి నెలకొంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కె. కిషన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ పరీక్షా ప్యాడ్స్ ,పెన్నులు, పెన్సిల్లు, స్కేల్, రబ్బర్, చాక్మీర్ తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాదాసి సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి కాల్వ శ్రీరాంపూర్ మండలానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శ్రీదేవి, ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, సాయి తదితరులున్నారు.

## పెద్దపల్లి జిల్లా పేరును శ్రీపాదరావు జిల్లా గా మార్చాలి

**- ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకుడు పూదరి సర్వేష్ గౌడ్ విన్నపం**

**సూర్య ముత్తారం**



పెద్దపల్లి జిల్లా పేరును శ్రీపాదరావు జిల్లాగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి సర్వేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన ముత్తారం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసి, ఆ పదవికి వన్నెతెచ్చిన దుద్దిళ్ల శ్రీపాదరావు పేరును పెద్దపల్లి జిల్లాకు పెట్టాలని సర్వేష్ గౌడ్ ప్రభుత్వాన్ని మంథని ప్రజల పక్షాన కోరుతున్నమన్నారు. ఇటీవలనే అధికారికంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై శ్రీపాదరావు విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా పెద్దపల్లి జిల్లాకు శ్రీపాదరావు పేరు పెట్టాలని మంథని నియోజక వర్గ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీసెల్ నాయకులు లింగస్వామి, సత్యం తదితరులు ఉన్నారు.

## యువత సామజిక సేవా స్ఫూర్తిని కలిగి ఉండాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**

మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పరీక్షా ప్యాడులను యువజన కాంగ్రెస్ నాయకులు నిజానపురం చందు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతతో విద్యార్థులకు సహాయం అందించడం గొప్ప విషయమన్నారు. మున్ముందు కూడా మరింతగా సామాజిక సేవలో ముందుండి మంచి పేరు తెచ్చుకోవాలని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్,ప్రిన్సిపాల్ కోల రమేష్, ముద్దసాని రంగన్న, నిజానపురం చందు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బిజెపి నాయకుడు ప్రవీణ్ మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడ్గుల ప్రవీణ్ కుమార్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా ప్రవీణ్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. ప్రవీణ్ మృతి పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నాయకులు వొడ్నాల విజయ్, ప్రభాకర్, శశి, తూర్పాటి రాజు, వేణు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధత గల కార్యకర్త మృతి చెందడం పార్టీకి తీరనిలోటు అని పలువురు అన్నారు.

## స్వీపర్లకు సన్మానం చేసి కుమారుడి జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తన కుమారుడి జన్మదిన వేడుకలను దేవాలయ స్వీపర్లకు సన్మానం, ఆర్థిక సహాయం చేయడం ద్వారా జరుపుకొని దాతృత్వాన్ని చాటుకున్న వ్యాపారి. హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి క్యాస ఉపేందర్ - శోభారాణి దంపతులు అమెరికాలో చదువుకుంటున్న తన కుమారుడు సాయి కృప జన్మదిన వేడుకలు మామూలుగా కాకుండా హుజురాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్లకు శాలువాలతో సత్కరించి, మంచి భోజనం పెట్టి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదల మధ్య కుమారుడి జన్మదిన వేడుకలు నిర్వహించిన వ్యాపారి ఉపేందర్ ను పలువురు అభినందించారు.

## ముగిసిన పల్స్ పోలియో కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతంగా ముగిసిందని హుజు రాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు తెలిపారు. మార్చి మూడో తేదీ నాడు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ లో ఐదు సంవత్సరాల లోపు 95 శాతం మందికి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేసినట్లు ఆయన అన్నారు. మిగతా రెండు రోజులలో దాదాపు 10 శాతం మంది ఐదు సంవత్సరాలలో పిల్లలకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయడం జరిగిందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సైదాపూర్, శంకరపట్నం, చెల్పూర్, హుజురాబాద్ అర్బన్, ఇల్లందకు%శీ%ట, వావిలాల, జమ్మికుంట అర్బన్, చల్లూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 22,653 మంది పిల్లలు ఉంటే దాదాపుగా 24,257 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేసినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## కబ్రస్తాన్ పనుల శిలాఫలక శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో కబ్రస్తాన్ పనులను మంగళవారం మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజు ఆరోగ్య శ్రీ బీమా పథకం వంటి నాలుగు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ 11 లక్షల తో కబ్రస్తాన్ కు నిధులను మంజూరు చేస్తామని త్వరగా పనులు పూర్తి చేయాలని కేటాయించిన నిధులు సరిపోకపోతే మళ్లీ నిధులను మంజూరు చేస్తానని ఆయన ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు, కబ్రస్తాన్ పనులలు అతి త్వరలోనే పూర్తిచేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు,ఈ శంకుస్థాపన లో వైస్ ఎంపీపీ పులికోట రమేష్, మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, ఉప్పగల మల్లారెడ్డి చైర్మన్, జిల్లా నాయకులు మహమ్మద్ రహీముద్దీన్ మండల నాయకులు మహమ్మద్ హరీష్, మండల నాయకులు ఎండి ఇసాముద్దీన్, మహమ్మద్ సమీ, మహమ్మద్ అన్వర్, మహమ్మద్ సలీం, మహమ్మద్ చోటు, మహమ్మద్ జాయద్ పాషా, ఎండి మోహినుద్దీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు త్రాగు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ - సాదాసీదాగా సర్వసభ్య సమావేశం**

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లావుడ్యా సంధ్యారాణి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని పలు సమస్యలను గురించి అధికారులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలు చివరి వరకు ఎండకుండా ఉండాలంటే రైతులకు సాగునీటిని ఏ విధంగా అందిస్తారని వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. అదే విధంగా చెరువుల ద్వారా పారకం ఉన్న పంటలకు ఏ విధంగా నీటిని అందిచారన్నారు. షెడ్యూల్ ప్రకారం మార్చి నెలలో ఎస్ఆర్ఎస్పీ నీటిని ఒక వారం పాటు నిలిపివేస్తామని ఇరిగేషన్ ఏఈ వినయ్ తెలపడంతో,ఇప్పటికే ఒక పంట తడికి నీరు అందలేదని ఎంపిటిసి ఆకుల మహేష్,ప్యాక్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అన్నారు. జెడ్పిటిసి సభ్యురాలు జాదవ్ అశ్విని మాట్లాడుతూ ధావన్ పల్లి చెరువులోకి నీరందక రైతులు అవస్థలు పడుతున్నారని,గతంలోనూ మీ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చామని,నీటి కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఎంపిటిసి దొంతి నాగరాజు మాట్లాడుతూ



24గంటలు కరెంటు ఇస్తామని అడపా దడపా విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరెంట్ కోతలు లేకుండా చూడాలని కోరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వేతనాలు సరైన సమయంలో అందేవిధంగా చూడాలని,ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది,ఆశ కార్యకర్తలకు సకాలంలో వేతనాలు అందుతున్నాయా లేదా అని సూపరింటెండెంట్ రవిని అడిగి తెల్సుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చాల పనులు చేయాల్సి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం 150 రోజుల పని దినాలు కల్పించి, కూలీలకు రోజుకి రూ.350 లు చెల్లిస్తామని వాగ్దానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఎపిఎం దివ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు రాలేదని వస్తే అమలు చేస్తామన్నారు.రామాజీపేట్ చెరువు నుండి ఫిల్టర్ బెడ్ ద్వారా నీటిని అందించేందుకు ప్రభుత్వానికి అంచనాలు,ప్రక్రియ ఎక్కడి వరకు వచ్చిందని గ్రిడ్ ఏఈ రాజశేఖర్ ను ప్రశ్నించగా ప్రభుత్వానికి ఫిల్టర్ బెడ్ ప్రారంభానికి కావాల్సిన నివేదికలు అందించామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలతో ఈ సంవత్సరం 29 లక్షల క్యూసెక్ లు వరద నమోదు ఐనదని, నీటి పారుదల శాఖ అధికారులు ఎస్ఆర్ఎస్పీ జోన్ 1 లో ఏప్రిల్ 10 వరకు పంటలకు కెనాల్ ద్వారా నీరు ఇవ్వాలని,అన్ని చెరువులు నింపే ప్రయత్నం చేయాలని,చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని,ప్రతి రోజు మిషన్ భగిరత నీరు అందించాలని, సాగు,తాగు నీరు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మిషన్ భగీరథ పథకం తో గ్రామాల్లో వేల నూతన ట్యాంక్ లు నిర్మాణం జరిగిందని,మిషన్ భగీరథ వాటర్ క్లోరినేషన్ పై ఇష్టారీతిన మాట్లాడటం ప్రతిపక్షాలకు తగదని, ప్రతి ట్యాంక్ ను ఎక్కడికక్కడ క్లోరినేషన్ చేసుకోవచ్చని,ఇది అధికారుల భాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం,జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని జాదవ్,ఎంపీఓ సుష్మ,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,ముత్యం రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు యం ఏ ముఖీద్,ఎంపీటీసీలు దొంతి నాగరాజు,మోర విజయ లక్ష్మీ,మందుల శ్రీనివాస్,మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్,కరెంట్ బిల్లు మాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

**సూర్య, రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ కాని వారు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ధరఖాస్తుదారులకు మార్చి - 2024 మాసం లో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నప్పుడు రూ. 500 కు గ్యాస్ సిలిండర్ రాకుంటే, అలాగే మార్చి - 2024 మాసం లో కరెంట్ బిల్ కొట్టినప్పుడు జీరో బిల్ రాకుంటే, దరఖాస్తు దారులు వారి యొక్క ఆధార్,రేషన్ కార్డ్, గ్యాస్ బుక్,మార్చి-2024 మాసం యొక్క కరెంట్ బిల్,దరఖాస్తు లో ఇచ్చిన మొబైల్ తీసుకొని వస్తే పురపాలక సంఘ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రము లో మళ్లీ నమోదు చేయబడును అని ఆయన తెలిపారు. ఇట్టి విషయాన్ని పట్టణంలో అన్ని వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్ పర్సన్,కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులను ఆయన కోరారు.

## గ్లోబల్ హ్యూమన్ రైట్స్ డాక్టరేట్ పొందిన ముత్యపు రాజు రెడ్డి.

**సూర్య,రాయికల్**

ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ వారు రాయికల్ పట్టణానికి చెందిన విస్డం హై స్కూల్ అధినేత ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేశారు. “ఆర్గనైజేషనల్ లీడర్షిప్” విభాగంలో ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. 2002 నుండి 2007 వరకు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఉచిత గిరిజన గురుకుల పాఠశాలల నిర్వహణ,2010 నుండి కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 2012 నుండి విస్డం హై స్కూల్ ద్వారా ఎంతోమంది అర్హులైన నిరుపేద విద్యార్థులకు విద్యారంగంలో సర్వాంగీన వికాసంతో కూడిన విద్య అందించినందుకు,2013 నుండి ప్రింట్ మీడియా (మీడియా టుడే జాతీయ దినపత్రికకు ప్రధాన సంపాదకులుగా)మరియు ఎలక్ట్రానిక్ మీడియా లో(%చీ%24 న్యూస్ కోఆర్డినేటర్ గా) 2018 నుండి అఖిలభారత జర్నలిస్టుల సంక్షేమ సంఘం,రాష్ట్ర అధ్యక్షులుగా మీడియా రంగంలో అందించిన సేవలు,2019 నుండి ఇంపాక్ట్ ద్వారా ఎంతోమంది యువతకు మోటివేషనల్ స్పీకర్ గా 2018 నుండి ( ట్రస్మ) తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం సంయుక్త కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు ఇలా వివిధ సంస్థలలో విభిన్న రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా నాయకత్వ పటిమకు చిహ్నంగా ఈ గౌరవ డాక్టరేటు ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాజు రెడ్డి కి ప్రెస్ క్లబ్ సభ్యులు, నాయకులు అభినందనలు తెలియజేశారు.



## మాడుగుల ప్రవీణ్ కి ఘన నివాళులు అర్పించిన బిజెపి జిల్లా శాఖ

**- ప్రవీణ్ నిబద్ధత గల బిజెపి నాయకుడు,.. మృతి తీరని లోటు**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య హుజురాబాద్**



బీజేపీ కరీంనగర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ కుమార్ అకాల మృతి పట్ల జిల్లా శాఖ సంతా పం వ్యక్తం చేసి, ఘన నివాళులు అర్పించింది . జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు హుజురాబాద్ పట్టణంలోని ప్రవీణ్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పార్టీ పతాకాన్ని కప్పి అనంతరం అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, నియమ నిబద్ధతతో భారతీయ జనతా పార్టీ కోసమే ప్రవీణ్ నిరంతరం కృషి చేశారని , ఆయన మృతి తీరని లోటన్నారు. ఇటీవల గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రవీణ్ , అకాల మరణం చెందడం విచారకరమన్నారు. జిల్లా పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని, వారి కుటుంబ సభ్యులందరికీ భగవంతుడు మనోధర్యాన్ని ప్రసాదించాలని , ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మండల అధ్యక్షులు రాముల కుమార్, నల్ల సుమన్, గంగిశెట్టి ప్రభాకర్ , వేణు ,తుర్పాటి రాజు యాంసాని శశిధర్ ,వినయ్, చైతన్య రాజశేఖర్ , నగేష్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జాతర ఉత్సవ కమిటీ నియామకం

**సూర్య వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయంలో ఈనెల 7 నుండి 9 వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా 23 మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీని మంగళవారం నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా నియామకం కాబడ్డ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్స్ పోలియో విజయవంతం....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో గత 3 రోజులుగా నిర్వహించుచున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని, 62 వేల 700 లక్ష్యానికి గాను 62 వేల 902 మంది ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశామని , 100.32 శాతం లక్ష్యం సాధించామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ పేర్కొన్నారు.



## రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**సూర్య శంకరపట్నం**

మండల పరిధిలోని కేశవపట్నం గ్రామ శివారులో గల వెంకటేశ్వర గార్డెన్, ఫంక్షన్ హాల్లో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలు వతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు తణుకు ప్రభాకర్, తణుకు సత్యనారాయణ, తణుకు ఓంకారం, తణుకు మూర్తి, తణుకు తిరుపతయ్య అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ మార్పు పై వస్తున్న కథనాలు అవాస్తవం..

**సూర్య పెద్దపల్లి**



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అర్ స్ ప్రవీణ్ కుమార్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తమని పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో రాజనర్సయ్య మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పార్టీ మారటం లేదని ట్విట్టర్ వేదికగా వివరణ ఇచ్చారని తెలిపారు.వివిధ సామాజిక మధ్యమాలలో వస్తున్న వదంతులను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ పేగ నరేష్, జిల్లా మహిళ కో కన్వినర్ కె. ఎల్ అనిత బహుజన్, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పెద్దపల్లి మండల అధ్యక్షులు గాజుల రమేష్,టౌన్ అధ్యక్షులు రామిళ్ళ శారద నాయకులు బోంకురి సాగర్ , బోంకురి అన్వేష్ , పల్లె ప్రశాంత్, సోహెల్, దోడ్డే విజయ్ తదితరులు పాల్గోన్నారు



## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం

**- హాజరైన ఎమ్మెల్సీ జీవన్, ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య,రాయికల్**

మండలంలోని సింగరావు పేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం కన్నుల పండుగ జరిగింది.ఇట్టి మహోత్సవాలకు కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ మాజీమంత్రి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మహిళలు గ్రామస్తులు అమ్మవారికి బోనాలను వండుకొని ఊరేగింపుగా తీసుకువచ్చి, నైవేద్యంగా సమర్పించారు అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దన్నపునేని రామచంద్ర రావు, సాయిరెడ్డి, కృష్ణమూర్తి, మల్లేశం, వివిధ పార్టీల నాయకులు,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం అంకునాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి, బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ ధైర్య,సాహసాలను పునికి పుచ్చుకొని గ్రామస్తులు,యువత ముందుకు సాగాలని అన్నారు.శాసనసభ్యునిగా మీ సమస్యలను పరిష్కరిస్తానని, ప్రజలను ఉద్దేశిస్తూ మార్పు బాగుందా అని అడగగానే ఏమీ బాగాలేదని ప్రజలు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ,టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,ఎంపీపీ పడిగల మానస,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరల భాస్కర్ యాదవ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మండల బిఆర్ఎస్ నాయకులు,స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేదని ఇల్లుకూల్చేందుకు అధికారుల ప్రయత్నం

**- గ్రామంలో ఏ ఇంటికి లేని అనుమతి మా ఇంటికే అవసరం వచ్చిందా అంటు బాదితుల అడ్డగింత**

**- బాదిత కుటుంబ సభ్యుల ఆత్మహత్య ప్రయత్నం - నాలుగు రోజులు గడువు ఇచ్చి వెనుదిరిగిన అధికారులు**

**సూర్య శంకరపట్నం**

గ్రామ పంచాయతి అనుమతి లేకుండా ఇల్లు నిర్మించారని కూల్చడానికి అధికారులు రావడంతో గ్రామంలో ఏ ఇంటికి లేని అనుమతి మా ఇంటికే వచ్చిందా అంటూ బాదిత కుటుంబం ఆందోళనతో నాలుగు రోజులు గడువిచ్చిన అధికారులు వెనుదిరిగిన సంఘటనలు శంకరపట్నం మండలం కరీంపేటలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కరీం పేట గ్రామానికి చెందిన అంకతి రాజయ్య, కుటుంబ సభ్యులకు వారసత్వంగా వస్తున్న భూమిలో మూడు సంవత్సరాల క్రితం రేకుల షెడ్డు నిర్మించుకోగా నాటి సర్పంచ్ వనపర్తి మల్లయ్య ఆ భూమిపై కన్నేసి అడ్డుకునే ప్రయత్నం చేశాడు అయితే వాళ్లు ప్రతిఘటించడంతో గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయగా ఇంటి నిర్మాణం కోసం రాజయ్య తన దగ్గర ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకోగా ధరణిలో ఇట్టి భూమికి సంబంధించిన సర్వే నెంబరు 311 లో ఉన్న భూమి మొత్తం ఎకరములు 2-04 గుంటల భూమి ఇండ్లు అని నమోదు కావడంతో అనుమతి పొందలేకపోయారు. దీనిని అదునుగా భావించిన నాటి సర్పంచ్ వనపర్తి మల్లయ్య వారి కుటుంబ



సభ్యులు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో ఇట్టి నిర్మాణం అక్రమ కట్టడం గా అధికారులు ధ్రువీకరించారు. కాగా ఇట్టి ఇంటిలో రాజయ్య మేన అల్లుడైన వనపర్తి ఐలయ్య కుటుంబం మూడు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. ఇటీవల ప్రభుత్వం అధికారులు మారడంతో గత వారం మాజీ సర్పంచ్ మల్లయ్య కుమారుడు హరీష్ ప్రజావాణిలో దరఖాస్తు చేయగా కలెక్టర్ ఎన్ఫోర్స్మెంట్ కమిటీకి కు ఆదేశాలు జారీ చేయడంతో కమిటీ సభ్యులైన తాసిల్దార్ అనుపమ, ఎంపీఓ ఖాజా బషిరోద్దిన్, ఎస్సై లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ సుధాకర్, ఆర్ అండ్ బి ఏ ఈ సాయి కృష్ణ, లైన్మెన్ సమ్మయ్య లు సిబ్బందితో మంగళవారం ఇంటి నిర్మాణం తొలగించుటకు రావడంతో ఇంటిలో నివాసం ఉన్న ఐలయ్య కుటుంబ సభ్యులు వారి బంధువులు అందరూ ఆందోళనతో అధికారులను వేడుకున్నారు గ్రామంలో అనుమతి లేకుండా ఎన్నో ఇండ్లు ఉన్నప్పటికీ మాజీ సర్పంచ్ మల్లయ్య మాపై కక్ష సాధింపులలో భాగంగా ఫిర్యాదు చేస్తే తమరు రావడం బాధాకరమని మా ఇల్లు కూల్చ వద్దని వేడుకున్నారు అధికారులు వినకపోవడంతో ఇంటిలో నివాసముంటున్న ఐలయ్య మందు డబ్బా తో ఎదురుగా ఉన్న రెండంతస్తుల బంగ్లా ఎక్కి మీ ప్రయత్నం ఆపకుంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో ప్రజా సంఘాల నాయకుల చొరవతో అధికారులు నాలుగు రోజులు గడువు ఇచ్చి వెనుతిరిగారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించాల్సిన బాధ్యత మాపై ఉంటుందని తహసీల్దారు అనుపమరావు తెలిపారు. అధికారులు వెనతిరగడంతోఎలాంటి అవాంచనియ సంఘటనలు చోటు చేసుకోక పోవడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాలలో ఇలాంటి అనుమతులేని ఇండ్లు చాలా ఉన్నాయని రెవెన్యూ తప్పిదాలతో ధరణి లోపాలతో నిర్మాణదారులు ఇంటి అనుమతులు పొందలేక పోతున్నారని, గ్రామాల్లో కక్ష సాధింపులకు అధికారులు చోటు ఇవ్వకుండా పరిష్కారించాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు అధికారులను కోరారు.



## వరి పొలాలను పరిశీలించిన ఏవో

**సూర్య ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలో ఈ వేసంగికి సుమారు పదివేల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్న నేపథ్యంలో గతంతో పోలిస్తే ఈసారి వరి పంటపై మొగి పురుగు తీవ్రస్థాయిలో పంట నష్టాన్ని కలిగించగా రైతులు పంటల సంరక్షించుకోవడానికి నానా ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చిన నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత ఆధ్వర్యంలో వరి పంట పొలాలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సమాచారాన్ని అందిస్తూ పంట నష్టం తీవ్రతరం కాకుండా తగు జాగ్రత్తలు సూచనలు చేస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం వంతడుపుల గ్రామంలో వరి పొలాలను వ్యవసాయ అధికారి పరిశీలించి వరి పై అగ్గి తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించి తగు సూచనలు చేశారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైకలాజోల్ ను పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కధన బేరికి కదలిరండి

**- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామం లోని బృందావన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కొడిమ్యాల, మల్యాల రెండు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కోరారు. ఈ నెల పద్దెండోవ తేది నాడు కరీంనగర్ లో జరిగే కేసీఅర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ నేతలు హజరు కావాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మల్యాల మండల పార్టీ అద్యక్షులు జనగం శ్రీనివాస్, మల్యాల జడ్పీటిసి రామ్మోహన్ రావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ లు రవిందర్ రెడ్డి, రాజేందర్, సుదర్శన్ లింగాగౌడ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన ప్రారంభం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మార్చి 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ముందస్తుగా ఒక రైతు వేదిక ఎంపిక చేసి అందులో వీడియో కాన్ఫరెన్స్ సెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలో ఎంపిక కాబడిన గుండారం, ఎల్కలపల్లి, కాట్నపల్లి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సెట్ లు ప్రభుత్వం ద్వారా అందించ బడ్డాయని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సెట్ ద్వారా దృశ్య శ్రవణ విధానంతో రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని మార్చి 6న ఉదయం 11 గంటలకు హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సెట్ లు ప్రభుత్వం రైతు వేదికల్లో అమర్చడంతో ప్రతి సీజన్ లో వచ్చే చీడ పీడలు, పోషక లోపాలు, ఇతర జంతు పక్షుల ద్వారా వచ్చే ఇబ్బందులు, రియల్ టైంలో రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా నిపుణుల ద్వారా అవగాహనా కల్పించి నివారణ చర్యలు చేపట్టే లాగా రైతులను ట్రైన్ చేయడం, అలాగే సీజన్ కి ముందస్తుగా నేల తయారీ, అనువైన పంటలు, వాటి రకాలు, విత్తనాల ఎంపిక , విత్తన శుద్ధి, మొదలగు సాంకేతిక జ్ఞానాన్ని అలాగే పంట కొత్త కాలంలో పంట నిల్వ , వాల్యూ అడీషన్, మార్కెటింగ్ వంటి వాటి పైన వారానికి రెండు సార్లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సౌకర్యం రైతులకు సంబంధం ఉన్న అనుబంధ శాఖల వారు కూడా ఉపయోగించుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి తెలిపారు.

## నీటి కొరత తీర్చాలని కమిషనర్ కు వినతి.

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డ్ లో నీటి కొరత తీవ్రంగా ఉందని, ఇట్టి సమస్య ను వెంటనే తీర్చాలని కోరుతూ వార్డ్ కౌన్సిలర్ కల్లేడ సునీత ధర్మపురి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సునీత మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని,వేసవి కాలం ప్రారంభమైన దృష్ట్యా రానున్న రోజుల్లో మరింత నీటి కొరత ఏర్పడనుందని,అధికారులు వెంటనే స్పందించి కాలనీవాసులు యొక్క నీటి కొరతను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు.



## ఘనంగా సెస్ చైర్మన్ చిక్కాల జన్మదిన వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి కార్యకర్తల తో కలిసి చిక్కాల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సిరిసిల్ల శాసనసభ్యుడు మాజీ మంత్రి కేటీర్, ఈ సందర్భంగా చిక్కాల రామారావుతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి,సంక్షేమం

**- మండల కేంద్రంలో బోర్వెల్స్ శంకుస్థాపన**

**సూర్య ఎండపల్లి**

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ బషీర్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని మార్కండేయ గుడి ఆవరణలో, కండి బోర్లు ఆవరణలో స్థానిక ఎంపిటిసి ఎండి బషీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి తాహసిల్దార్ రవికాంత్ తో కలిసి రెండు బోర్ వెల్స్ ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సంఘ ప్రెసిడెంట్ మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, కుసుమ రాజ్, గుర్రం చంద్రయ్య, సామల రవి, చిరుమల్లు లచ్చయ్య, తోడేటి బాల్లింగ్, చిన్న సత్తయ్య, కనుకుంట్ల ప్రశాంత్, రఘు, బై కానీ శంకర్, సంపత్, కొమురయ్య, కుమార్, మహేష్, రాయ మల్లు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ శ్రేణుల్లో సంబరాలు

**సూర్య ఎండపల్లి**

పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను, తెలంగాణ మాజీ సీఎం , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రకటించడం పట్ల కేసిఆర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు , మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు

**సూర్య ఎండపల్లి**

పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కెసిఆర్ ప్రకటించిన సందర్భంగా ధర్మపురి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గూడెం సత్యనారాయణ టెంపుల్ ఆవరణలో టిఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాదం భాస్కర్, మేకల అంజి, అరికిల్ల మహేందర్, పడిదం వెంకటేష్, దుర్గం కృష్ణ పాల్గొన్నారు.



# సేవలను మరింత విస్తృత పరచాలి

## - లయన్స్ క్లబ్ గవర్నర్ హన్మాండ్ల రాజారెడ్డి

**సూర్య,రాయికల్**

నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ గవర్నర్ హన్మాండ్ల రాజారెడ్డి,మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశానికి లయన్స్ క్లబ్ గవర్నర్ హన్మాండ్ల రాజారెడ్డి హాజరై 2023 -24 సంవత్సరంలో నిరుపేదల కోసం చేపట్టిన 78 సేవా కార్యక్రమాల వివరాలను తెలుసుకొని అభినందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి



కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం బుధ వారం పద్మశాలి సేవా సంఘంలో ఏర్పాటు చేసే అక్యుప్రెషర్ ఉచిత వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,జోన్ చైర్పర్సన్ కాటిపెల్లి రాంరెడ్డి, డిసీలు మ్యాకల రమేష్,చౌడారపు లక్ష్మీనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్,ఉపాధ్యక్షులు బొడుగం అంజిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, ఎద్దండి దివాకర్ రెడ్డి,కడకుంట్ల నరేష్, దాసరి గంగాధర్,వాసం స్వామి,బొమ్మకంటి నవీన్, కట్కం కళ్యాణ్,ఆంజనేయులు,జక్కుల చంద్రశేఖర్, శ్రీనివాస్,రాం ప్రసాద్,మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోనీ ముత్తారం గ్రామంలో నూతన యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యాదవ సంఘం అధ్యక్షులు మారువేని రాజయ్య లు ప్రారం భించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ను ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గోపగోని బసవయ్య, గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు అరిగే ప్రభాకర్, ఎన్ రెడ్డి పవన్, గౌరవ అధ్యక్షులు పల్లె మహేష్, ఇజిగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన కమిటీ సభ్యులు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల కొత్తపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో నిర్వహించే మహా శివరాత్రి మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దానవేణి రాములు యాదవ్,పాలక మండలి సభ్యులు,నర్సయ్య, రాజన్న, నాయకులు రవి గౌడ్,గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ...

### - కార్యకర్తల సేవ ఎప్పటికీ మర్చిపోలేను

**సూర్య శంకరపట్నం**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన సేవ ఎప్పటికీ మర్చిపోలేననీ మానకొండూర్ నియోజవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కార్యకర్తల సేవలను కొనియాడారు. మంగళవారం మండలంలోని కేశవపట్నం శివారులో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు బసవయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. మూడో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సేవ మరువలేనిదని సైనికుల పని పనిచేశారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణ శాసనసభకు మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర బ్రహ్మరథం పట్టి అధికారం కట్టబెట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన హామీలతో పాటు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి మంత్రివర్గం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేసి అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నటికీ పార్టీ మరువలేదని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధక్షుడు మహమ్మద్ ఇస్మాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చింతి రెడ్డి పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్ ఎస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, కొత్తగట్టు మచ్చ గిరిజన దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థికంగా ఎదగాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సకలాంగులకు దీటుగా దివ్యాంగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కింద యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో తోట సుజాత అనే దివ్యంగురాలుకు అందించిన జిరాక్స్ మిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మెప్మా ఆధ్వర్యంలో ఆదర్శ సంఘంలో సభ్యురాలుగా సుజాత పనిచేస్తున్నారు. లక్ష విలువ చేసే జిరాక్స్ మిషన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు సైతం నేడు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. జిరాక్స్ మిషన్ తో స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మెప్మా పీడీ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి



సరస్వతి, యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను తొలగించాలి

### - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఉన్న మద్యం బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలని, ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వెంటనే బెల్ట్ షాపులను మూసివేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. మంగళవారం బెల్ట్ షాపులు మూసివేయడంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అక్రమ మద్యం అమ్మకాల దుకాణాలను గుర్తించి వాటిని వెంటనే మూసివేయాలని, బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు బుక్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వం అనుమతించిన వైన్ షాపులు, బార్ లలో మాత్రమే మద్యం విక్రయాలు జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడ బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు జరగవద్దని, ప్రతి వైన్ షాప్ కు కేటాయించే మద్యం స్టాక్ వివరాలు నిరంతరం పరిశీలించాలని, బెల్ట్ షాపుల నిర్వాహకుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బెల్ట్ షాపుల నిర్మూలన పట్ల అలసత్వం వహిస్తే అధికారులపై సైతం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బెల్ట్ షాపుల నిర్మూలనకు అధికారులు కృషి చేయాలని, బెల్ట్ షాపుల నిర్మూలనలో అధికారులకు పూర్తిస్థాయి సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ సూపర్ ఇండిటెన్డెంట్ మహిపాల్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు శిరీష, మంగమ్మ, గురునాథ్, రాకేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో గత 14 రోజుల హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. నగదు రూ. 1.14 కోట్లు, బంగారం 124 గ్రాములు, వెండి 7కిలోల 500 గ్రాములు గా భక్తులు సమర్పించుకున్నారు. ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ ,కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఏసి చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఏ ఈ ఓ ఎస్.హరికిషన్, జయకుమారి, బి.శ్రీనివాస్, పి.నవీన్ మరియు ఆలయ ఉద్యోగులు, పాటుగా శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాపై పకడ్బందీగా సర్వే లోటుపాట్లను సవరించాం

### - రెండు చోట్ల ఉన్న ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించాం

### - కలెక్టర్ పమేలా సత్పతి

05 సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో ఓటరు జాబితాపై వచ్చిన ఫిర్యాదులపై పకడ్బందీగా సర్వే చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఓటర్ జాబితాపై కలెక్టర్ సమీక్ష జరిపారు. దీనికి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి డిప్యూటీ సీఈఓ హరి సింగ్, తోపాటు తహసిల్దార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో బిఎల్ఓలు ఓటరు జాబితా పై క్షుణ్ణంగా సర్వే చేశారని చెప్పారు. రెండు చోట్ల ఉన్న ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లను తొలగించామని పేర్కొన్నారు. లోటుపాట్లను అన్ని సవరించామని తెలిపారు. అవసరమైతే అధికారులు మరోసారి వెళ్లి తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితా తోపాటు పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ఆర్డీఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

